


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 27-11-2022 సంపుటి : 04 సంచిక :86 పేజీలు : 4 వెల : రూ 3-00


# భారత రాజ్యాంగానికి బద్దుడనై పనిచేస్తున్నా

రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేక పోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడలేం

పలు అంశాలపై ట్విట్టర్‌లో షేర్ చేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,నవంబర్26( భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. పలు కీలక అంశాల గురించి ట్విట్టర్‌లో షేర్ చేశారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్న నాటినుంచి.. ప్రధానమంత్రి అయ్యే వరకు తాను భారత రాజ్యాంగ స్ఫూర్తితో అనుసరించిన పలు కీలక అంశాల గురించి ప్రస్తావించారు. భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కష్టం.. అని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించారు. 2021 రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రసంగించిన ప్రధాని మోడీ.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని.. అదే ఫైనల్ అంటూ పేర్కొనడం.. భారత రాజ్యాంగం పట్ల ఆయనకున్న మేథో శక్తి, విశ్వాసాన్ని తెలియజేస్తుంది. ఈ రోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. పలు



కీలక అంశాల గురించి ట్విట్టర్‌లో షేర్ చేశారు. 1949లో రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా.. 2015 నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా కేంద్రం నిర్వహిస్తోంది. బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని 2015లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం.. ఈ రోజును రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. అంతకుముందు ఈ రోజును లా డేగా పాటించేవారు. అయితే, ప్రధాని మోడీ తాజాగా.. మోడీ ఆర్కైవ్ లో షేర్ చేసిన అంశాలు.. ఆయనకు భారత రాజ్యాంగంపై ఉన్న మక్కువ..దార్శనికతకు ఈ కార్యక్రమాలు అద్దంపడుతున్నాయి. భారత రాజ్యాంగం రచించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోడీ.. 1999లో చేతిరాతతో ఓ కీలక అంశాన్ని ప్రస్తావించారు. 'రాజ్యాంగానికి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. మన కర్తవ్యం లేదా మన హక్కులు దేశాన్ని ముందుకు నడిపించగలవా..? అనే దానిపై దేశవ్యాప్త చర్చ అవసరం. రాబోయే శతాబ్దంలో దేశ నిర్మాణం ఒక ప్రజా ఉద్యమంగా ఎలా మారుతుంది?' అనే అంశాలపై చేతితో స్వయంగా రాసిన పేజీలను ఆయన షేర్ చేశారు. ‡ూజ్యాంగం ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. 2010లో అప్పటి సిఎం మోడీ సంవిధాన్ గౌరవ్ యాత్రను నిర్వహించారు. గుజరాత్‌లోని సురేంద్రనగర్‌లో ఏనుగుపై ఉన్న రాజ్యాంగానికి సంబంధించిన భారీ ప్రతిరూపంతో కూడిన చారిత్రాత్మక ర్యాలీని ఆయన నిర్వహించారు. 2011లో అప్పటి గుజరాత్ సీఎం మోదీ 'భారత్ ను సంవిధాన్' భారత రాజ్యాంగానికి గుజరాతీ వెర్షన్‌ను విడుదల చేశారు. భారత రాజ్యాంగాన్ని స్థానిక భాషలో ప్రచురించడం



వల్ల ప్రజలు దేశ చట్టాలను బాగా అర్థం చేసుకోవడంలో, దాని స్ఫూర్తిని తెలియజేయడంలో సహాయపడతాయని మోదీ విశ్వసించారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆమోదించినందుకు గౌరవసూచకంగా 2015 నుంచి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని పీఎం మోడీ నాయకత్వంలో ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ మేరకు కొత్త పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ కాన్‌స్టిట్యూషన్ హాల్ / గ్యాలరీలో భారత రాజ్యాంగానికి సంబంధించిన కీలక అంశాలను చిత్రాలను కూడా ప్రదర్శిస్తోంది.

# రాజ్యంగ పరిరక్షణకు ప్రజలు కలిసిరావాలి

చంద్రబాబు నాయుడు



అమరావతి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు అయన ఒక బహిరంగ లేఖ రాసారు. ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ, సమన్యాయం అందించే ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగం మనది. ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ రూపకర్తల ఆశయాల అమలుకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంకల్పం తీసుకుందాం. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితుల నేపథ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రజలకు ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు."రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే పాలకుడు చెడ్డవాడు అయితే అది చెడ్డ ఫలితాలనే ఇస్తుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదైనా దాన్ని అమలు చేసే పాలకుడు మంచివాడు అయితే అది మంచి ఫలితాలు ఇస్తుంది" అని డా.బి.ఆర్. అంబేద్కర్ 1949లో రాజ్యాంగ సభలో అభిప్రాయపడ్డారు. ఆయన నాడు చేసిన వ్యాఖ్యలు జగన్ రెడ్డి లాంటి చెడ్డ పాలకులు భవిష్యత్తు లో వస్తారని ముందే ఊహించి చెప్పి ఉంటారని అయన అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నియంతృత్వ పోకడలతో జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో రాష్ట్రంలో ఆరాచక, ఆటవిక పాలన సాగుతోంది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించినా...పాలకులు, పాలనను విమర్శించినా ప్రజలు, రాజకీయ పార్టీలపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారు. ప్రజా సమస్యలపై రాజకీయ పక్షాలు నిరసనలు తెలిపే హక్కు కూడా లేదన్నట్లు అక్రమ కేసులు పెడుతున్నారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలియజేసే హక్కును హరిస్తున్నారు. కొంతమంది కళంకిత అధికారులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వందల సంఖ్యలో కోర్టు ధిక్కార పిటిషన్లు గాడి తప్పిన పాలనకు నిదర్శనం. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా పలువురు అధికారులు కోర్టు బోనులో నుంచోవాల్సిన దుస్థితి గతంలో ఎప్పుడూ లేదు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా లక్షల కోట్ల అప్పులు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు.

# రాజ్యాంగం మన సంఘ సంస్కర్త సీఎం జగన్



అమరావతి సంఘ సంస్కరణల చరిత్రలోనే, సామ్యవాద చరిత్రలోనే అత్యంత గొప్పదైన చారిత్రక గ్రంథం మన రాజ్యంగామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపీ సీఎం జగన్, ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ 19500 భాషలు మాట్లాడే మన దేశానికి రాజ్యాంగం ఇచ్చిన రోజు ఇది. మనందరికి క్రమశిక్షణ నేర్పే ఒక రూల్ బుక్. ఈ పవిత్ర గ్రంధాన్ని రంచించారు అంబేద్కర్. సామాజిక చరిత్రల్ని తిరగరాస్తూనే ఉంది రాజ్యాంగమని కొనియాడారు. రాజ్యాంగం మన భావాలని, భావజాలాన్ని మారుస్తూనే ఉంది. రాజ్యాంగం మన సంఘ సంస్కర్త. దైవమిచ్చిన ప్రజా ఆయుధం రాజ్యాంగం. 2023లో అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించబోతున్నాం. గ్రామస్వరాజ్యానికి రూపకల్పన చేసి గ్రామసచివాలయాలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మనదే. సీబీఎస్‌ఈ ఇంగ్లీషు మీడియం నుంచీ డిజిటల్ క్లాస్ రూం ల వరకూ అన్నీ తెచ్చిన ప్రభుత్వం మనది. 50% మహిళలకు రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటి ప్రభుత్వం మనదే. మహిళా సాధికారతకు అనేక ముందడుగులు వేసిన ప్రభుత్వం మనదే. ఇళ్ళు లేని పేదలకు భూములిస్తే భౌగోళిక సమతౌల్యం దెబ్బతింటుందనే వాదనలు కూడా ఎదుర్కొంటున్నది మనమే. 1,76,517 కోట్లు డీబీటీ ద్వారా అందించాం. 3,18,536 కోట్లు డిబిటి, నాన్ డిబిటి ల ద్వారా అందించాం. మంత్రి మండలిలో 70% ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలే. రాజ్యసభకు 8 మందిని పంపితే అందులో ఐదుగురు ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలే. 13 జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల్లో 9 మంది ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలేనని అన్నారు. గవర్నర్, బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ దినోత్సవం చేసుకుంటున్నాం. దేశ ప్రజలు ఎప్పటికీ రాజ్యాంగ రచయితల సేవను మరువలేరు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ గా జరుపుకుంటున్నాం. ప్రపంచ అతిపెద్ద రాజ్యాంగం మనదే. వివిధ కుల, మత, భాష, ప్రాంతాలతో విలసిల్లేది మన రాజ్యాంగం. సామాన్యలకు సమాన హక్కులు కలిగిస్తుంది మన రాజ్యాంగం. భారతదేశం ప్రజాస్వామ్యానికే తల్లి లాంటిది అని చెప్పడానికి గర్విస్తున్నాను. జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యాలకు రాజ్యాంగం పెద్దపీట వేసింది. రష్యా- యుక్రైన్ యుద్ధం ప్రపంచ యుద్ధానికి దారి తీయకుండా భారతదేశం చేయగలిగింది. రష్యా, యుక్రైన్ దేశాధిపతులతో మాట్లాడిన ఏకైక సమర్ధవంతుడు ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నూతన సీఎస్‌గా గిరిధర్ అరమణే?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన..ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినట్లు సమాచారం. మరోవైపు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో గిరిధర్ అరమణే ఇవాళ భేటీ అయ్యారు. కొత్త సీఎస్ నియామకంపై కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది.ఏపీ కేడర్ సీనియార్టీ జాబితాలో గిరిధర్ అరమణే రెండో స్థానంలో ఉన్నారు. ఒకవేళ అరమణే సీఎస్‌గా బాధ్యతలు చేపడితే 2023 జూన్ 30 వరకు ఆ పదవిలో కొనసాగుతారు. కొత్త సీఎస్ నియామకంపై ఇవాళ ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ ఈనెల 30న పదవీవిరమణ చేయనున్నారు. డిసెంబరు 1 నుంచి నూతన ప్రధాన కార్యదర్శి బాధ్యలు చేపట్టాల్సి ఉంటుంది. తొలుత కొత్త సీఎస్‌గా జవహర్‌రెడ్డిని నియమించనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.



# ఇస్రో జైత్రయాత్ర

పీఎస్ఎల్వీ సీ54 ప్రయోగం విజయవంతం

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ప్రవేశపెట్టిన పీఎస్ఎల్వీ సీ54 విజయవంతమైంది. ఈఓఎస్ 06, ఎనిమిది చిన్న ఉపగ్రహాలను కక్ష్యలోకి తీసుకెళ్లేందుకు దీనిని



ప్రయోగించారు.సముద్రాలపై వాతావరణాన్ని అధ్యయనం చేసేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. ఈ ప్రయోగం ద్వారా భారత్‌కు చెందిన 1,117 కేజీల బరువున్న ఈఓఎస్ 06, అలాగే 18.28 కేజీల బరువున్న ఐఎన్ఎస్ 2బీ, 16.15 కిలోల బరువున్న ఆనంద్, 1.45 కిలోల బరువున్న రెండు థాయ్ బోల్ట్ షాటిలైట్స్‌తో పాటు.. 17.92 కేజీల బరువున్న 4 యూఎస్‌కు చెందిన యాస్ట్రో కాట్ ఉపగ్రహాలను నింగిలోకి పంపారు. శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఇది 87వ ప్రయోగం కావడం గమనార్హం.పీఎస్ఎల్వీ సీ54 ప్రయోగం విజయవంతం కావడంతో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నో ఏళ్ల కృషికి ఫలితమే ఈ విజయమని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. నీటి వనరుల పర్యవేక్షణ, తుపాను అంచనా, భూవాతవరణంపై పీఎస్ఎల్వీ సీ54 అధ్యయనం చేయనున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఒక్క ఇంటినీ కూల్చకున్నా.. 'ఇప్పటం' అబద్ధాలు ఇంకా..



అమరావతి: తప్పుడు అఫిడవిట్లు సమర్పించి సానుకూల ఉత్తర్వులు పొందడంపై కన్నెర్ర చేస్తూ 14 మంది ఇళ్ల యజమానులు రూ.లక్ష చొప్పున ఖర్చుల కింద చెల్లించాలని సాక్షాత్తూ హైకోర్టు స్పష్టమైన తీర్పు వెలువరించిన తర్వాత కూడా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 'ఇప్పటం' అబద్ధాలను ఇంకా కొనసాగించేందుకు సన్నద్ధం కావడంపై విస్మయం వ్యక్తమవుతోంది.ఈ నెల 27వతేదీన పవన్‌కళ్యాణ్ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో ఇప్పటం ఇళ్ల యజమానులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చెక్కులను అందజేస్తారని ఆ పార్టీ పేర్కొంది.ఇప్పటంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని కట్టిన నిర్మాణాలను రూ.1.65 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నగర పాలక సంస్థ అధికారులు ఈ నెల 4వ తేదీన ఆక్రమణలు తొలగించిన విషయం తెలిసిందే. మానవతా దృక్పథంతో ఇళ్ల జోలికి వెళ్లకుండా ఆక్రమించి కట్టిన ప్రహారీ గోడలు, మెట్లు లాంటి వాటినే అధికారులు తొలగించగా ప్రభుత్వం ఇళ్లను కూల్చి వేసిందంటూ పవన్‌కళ్యాణ్ ఉద్రిక్తతలు రేకెత్తించేందుకు ప్రయత్నించారు. ఓ వర్గం మీడియా కూడా తప్పుడు కథనాలను ప్రచురించింది. అయితే జనసేన సభకు భూములిచ్చిన రైతులెవరు వారిలో లేరని సాక్ష్యాధారాలతో ఇప్పటికే రుజువైంది.

# సంపాదకీయం

ఆదివారం 27-11-2022

## రాజ్యాంగ పదవుల్లో రాజకీయ నియామకాలు

రాజ్యాంగ పదవులలో అధికార నియామకాల విషయంలో, వివాదాలు తలెత్తడం కొత్త విషయం కాదు. సీబీఐ, ఈడీ,సీవీసీ డైరెక్టర్లు, సీఈసీ కమిషనర్ల నియామకాల నుంచి, విశ్వ విద్యాలయాల వైస్ వైస్ చాన్సలర్ల నియామకాల వరకు, అనేక సందర్భాలలో రాజ్యాంగ పదవుల్లో రాజకీయ నియామకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు రావడం, ఆ నియామకాలు వివాదంగా మారడం చాలా కాలంగా ఉన్నదే. ఇప్పుడు, మళ్ళీ మరోమారు అలాంటి వివాదమే తెరపైకొచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు కమిషనర్లలో ఒక కమిషనర్ పోస్ట్ చాలాకాలం ఖాళీగా ఉంది, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం, కేంద్ర న్యాయశాఖ సిఫార్సు చేసిన నలుగురిలోంచి, మాజీ ఐఏఎస్ అధికారి అరుణ్ గోయల్ ను ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమించింది. ఆయన ఆ వెంటనే బాధ్యతలు స్వీకరించారు. అయితే, ఈ నియామక ప్రక్రియను సుప్రీం కోర్టు తప్పు పట్టింది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ నియామకం కోసం న్యాయశాఖ, అనేక పేర్లను పరిశీలించి నలుగురి పేర్లను షార్ట్‌లిస్ట్ చేసింది. నవంబరు 18న ఆ ఫైల్‌ను ప్రధాని కార్యాలయానికి పంపించింది. ప్రధాని అదే రోజున ఒక పేరును ప్రతిపాదించారు... ఇలా ఒకే రోజులో ప్రధాని కార్యాలయం నిర్ణయం తీసుకోవడంతో గోయెల్ నియామకం నిబంధనల ప్రకారమే జరిగిందా అని అనుమానం సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను ఎందుకంత వేగంగా పూర్తి చేయవలసి వచ్చిందని, ధర్మాసనం ప్రశ్నించింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని రూల్ 37 ప్రకారం, ఎన్నికలను జరపడానికి లేదా నిర్వహించకుండా ఉండటానికి ఎన్నికల కమిషన్‌కు హక్కు ఉంది. నకిలీ ఓటర్లను అరికట్టేందుకు శేషన్ ఫొటోతో కూడిన ఓటర్ ఐడీని తీసుకురావాలన్నారు. ఫొటోతో కూడిన ఓటరు ఐడీ తీసుకురావడానికి ప్రభుత్వం ఆలస్యం చేస్తే రూల్ 37ను ఉపయోగిస్తామని శేషన్ తేల్చి చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. మాజీ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ దీనిని 'ప్రజాస్వామ్య ప్రతిష్టంభన'గా పోల్చారు. అయితే అప్పటి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతి బసు శేషన్‌ను 'పిచ్చి కుక్క' అని కూడా అన్నారు. న్యాయపరమైన జోక్యం తర్వాత శేషన్ కొంత మేర వెనకడుగు వేశారు. కాగా, ప్రస్తుతం ఫొటోతో కూడిన ఓటరు గుర్తింపు కార్డు ఆయన సంకల్పానికి ఫలితమే. ఇంకా నవంబర్‌లో జరిగిన ఓ కేసు సందర్భంగా సుప్రీం కోర్టు "సీఈసీగా ఉత్తమైన వ్యక్తి ఉండాలి.. టీఎన్ శేషన్ లాంటి వ్యక్తి వ్యవస్థకు అవసరం" అని ఆయనను పరోక్షంగా కీర్తించింది.అరుణ్ గోయల్ ఇటీవలే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడం, ఆ వెంటనే ఎన్నికల కమిషనర్‌గా నియామకం పొందడం వెనుక అనుమానాలు వ్యక్తం చేసింది. కేంద్ర న్యాయశాఖ నలుగురి పేర్లను సిఫార్సు చేస్తే, వారిలో అందరికంటే వయస్సులో చిన్నవారైన అరుణ్ గోయల్ పేరును ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు. ఫైల్ సర్క్యులేట్ కాకుండానే, ఒకే రోజులో ప్రధాని కార్యాలయం ఎలా నిర్ణయం తీసుకుంది. ఒకే రోజులో అప్పాయింట్మెంట్ ఎలా జరిగింది. ఎందుకంత హడావుడిగా, వేగంగా ఆమోదించాల్సి వచ్చింది? అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది.ఎన్నికల ప్రధాన కమిషనర్ ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొలీజియం లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గత 5 రోజులుగా విచారిస్తోంది. జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ సీటీ రవికుమార్‌తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్లను విచారిస్తోంది. ఇదే సమయంలో ఈసీ నియామకం జరగడంతో సుప్రీం కోర్టు, బుధవారం ఆకేసు విచారణ సందర్భంగా అనుమానాలు వ్యక్త పరుస్తూ, ప్రశ్నలు సంధించింది. అరుణ్ గోయల్ నియామక ప్రక్రియకు సంబంధించిన ఫైళ్లను కోర్టుకు సమర్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అరుణ్ గోయల్ నియామకానికి సంబంధించిన ఫైళ్లను కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి గురువారం కోర్టుకు సమర్పించారు.సదరు ఫైళ్లను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం తీరుపై మరోసారి అసహనం వ్యక్తం చేసింది. 24 గంటలు కూడా గడవక ముందే మొత్తం నియామక ప్రక్రియను ఎలా పూర్తి చేశారని ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇదేం నియామకం?ఎందుకీ తొందర?అంటూ ధర్మాసనం నియామక ప్రక్రియ విషయంలో అసంతృప్తిని వ్యక్తపరిచింది. అయితే అదే సమయంలో సుప్రీం ధర్మాసనం, ఇక్కడ మేం అరుణ్ గోయల్ సామర్థ్యాలను శంకించట్లేదు.నియామక ప్రక్రియ గురించి మాట్లాడుతున్నాం అని స్పష్టం చేసింది. మే15వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషనర్ పోస్టు ఖాళీగా ఉందని, నాటి నుంచి నవంబరు 18వ తేదీ వరకు ఏం జరిగిందో చెప్పాలని ఏజీని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది.అటార్నీ జనరల్ వెంకటరమణి వాదనలు వినిపిస్తూ.. ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. గతంలోనూ 12 నుంచి 24 గంటల్లో నియామకాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. న్యాయశాఖ ప్రతిపాదించిన నాలుగు పేర్లను డీఓపీటీ డేటాబేస్ నుంచే తీసుకున్నారు.ఆ వివరాలన్నీ బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయి. ఇక, పేరు ఎంపిక సమయంలో వ్యక్తి సీనియార్టీ, పదవీ విరమణ వయసు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వివరణ ఇచ్చారు.ఈ అంశంపై విచారణ చేపట్టడం, అనుమానాల నివృత్తి కోసం వేసే ప్రశ్నల ద్వారా.. కేంద్రానికి తాము వ్యతిరేకమని అర్థం చేసుకోకూడదని సుప్రీం ధర్మాసనానికి నేతృత్వం వహిస్తున్న జస్టిస్ కేఎం జోసెఫ్ వ్యాఖ్యానించారు. తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవహారంలో లిఖితపూర్వక వాదనలు దాఖలు చేసేందుకు ఇరుపక్షాలకు 5 రోజుల సమయం ఇచ్చింది. వాద, ప్రతివాదనలు విన్న తర్వాత సీఈసీ, ఈసీలను పారదర్శకంగా నియమించడానికి స్వతంత్ర ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలా? వద్దా? అనే అంశంపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వనుంది. అయితే, ఈ వివాదం ఇంతటితో ముగిసి పోతుందని అనుకోలేమని, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ముంగిట జరిగిన ఈ నియామకం విషయంలో రాజకీయ దుమారం చెలరేగినా ఆశ్చర్య పోనవసరం లేదని, రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అలాగే, రాజ్యాంగ పదవుల నియామకాల్లో తలెత్తే సమస్యలు, వివాదాలకు శాశ్వత పరిష్కారం కనుగొన వలసిన అవసరం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. తెలంగాణ, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ప్రస్తుతం విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ల నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్లకు మధ్య వివాదాలు రగులుతున్న నేపథ్యంలో, రాజ్యాంగ పదవుల నియామకాల విషయంలో జాతీయ స్థాయిలో సమగ్ర చర్చ అవసరం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పవన్ రథం రెడీ...

తిరుపతి, నవంబర్ 26,ఏపీలో జనసేన జెట్ స్పీడుతో దూసుకెళ్తోంది. వ్యూహాలు, ప్రతివ్యూహాలతో అధికార వైసీపీని ఢీకొట్టేందుకు ఉరకలేస్తోంది. అందుకు తగ్గట్టే వరుస కార్యక్రమాలతో కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్. అంతేకాదు టీజర్ మాత్రమే రిలీజైందా? అసలు పొలిటికల్ ట్రైలర్ ఎప్పుడు? అనే చర్చ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది. మరీ ముఖ్యంగా పవన్ చంద్రబాబు భేటీ తర్వాత ఏపీ రాజకీయాలు వేడెక్కాయి. పవన్-చంద్రబాబు మీటింగ్‌కు ఒకరోజు ముందే పవన్‌తో సోమువీర్రాజు సమావేశమయ్యారు. విశాఖ ఘటనపై పవన్‌కు సోమువీర్రాజు సంఘీభావం తెలిపారు. కానీ విజయవాడలో చంద్రబాబు-పవన్ భేటీ తర్వాత రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. మరీ ముఖ్యంగా 2024 ఎన్నికలే టార్గెట్ పెట్టుకుని మరీ ముందుకు కదులుతున్నారు పవన్ కల్యాణ్. జనసేనాని ప్రచార రథం శరవేగంగా రెడీ అయ్యింది. ఈ ప్రచార రథంలోనే జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, ఇందులోనే ఎన్నికల ప్రచారం కూడా నిర్వహించనున్నారు. ఈ ప్రచార యాత్ర మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ ఇదే వ్యాన్‌ను ఉపయోగించబోతుండటంతో.. దగ్గర ఉండి మరీ ఈ వ్యాన్‌ను రెడీ చేయించుకున్నారు పవన్. జనంలోకి వెళ్లేందుకు జనసేనాని పవన్ కల్యాణ్ చేపట్టబోయే వ్యాన్ మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ వినియోగించే బస్సును ప్రత్యేకంగా రూపొందించారు. ప్రస్తుతం ఈ బస్సు పనులు ముగిశాయి. అంతేకాదు తిరుపతి నుంచి ప్రారంభంకానున్న బస్సుయాత్ర.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా రూట్ మ్యాప్ సిద్ధమవుతోంది. ఈ పర్యటనలో గత ఎన్నికల్లో జనసేన దగ్గర వరకు వచ్చి ఓడిపోయిన నియోజకవర్గాలను ప్రధానంగా టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడున్న ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే.. విజయానికి కావాల్సిన ఓట్ల శాతం పెంచుకోవాలని జనసేన భావిస్తోంది. అలాంటి దాదాపు 30 నియోజకవర్గాలను ఎంపిక చేసుకొని సభలు నిర్వహించడంతో పాటు అవసరమైతే పవన్ పాదయాత్రను

కూడా నిర్వహిస్తారన్న ప్రచారం జరుగుతోంది. తిరుపతి నుంచి మొదలయ్యే యాత్రలో ఉమ్మడి జిల్లాల్లో ప్రధాన నగరాలు, జనసేనకు పట్టున్న నియోజకవర్గాలను టచ్ చేయనున్నారు. అయితే భారీ ఎత్తున్న ప్రారంభం కాబోతున్న ఈ బస్సు యాత్ర కోసం బస్సులో అత్యాధునిక టెక్నాలజీతో పాటు మెరుగైన హంగులతో వాహనాన్ని రెడీ చేశారంటా. పవన్ కల్యాణ్ సూచనల మేరకే ఈ ప్రచార రథాన్ని రెడీ చేసింది పార్టీ క్యాడర్. అయితే ఈ బస్సు మంచి పొలిటికల్ మోడల్‌తో సిద్ధం చేశారు. అయితే కొద్ది రోజుల క్రితం పవన్ కల్యాణ్ తన రథ చక్రాన్ని పరిశీలించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే చూసేందుకు ఈ బస్సు మిలిటరీ కలర్ లుక్‌తో పాటు హై సెక్యూరిటీ సిస్టమ్ విత్ జీపీఎస్ ట్రాకింగ్ వంటి ఫెసిలిటీలు బస్సులో ఉన్నాయంటా. అంతేకాదు.. బస్సులోకి చుట్టూరా 360 డిగ్రీలో సీసీ కెమెరాలు ఉండి.. నిత్యం మానిటరింగ్ చేసే ఓ స్పెషల్ టీమ్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# రఘురామకు బిగిస్తున్న ఉచ్చు



హైదరాబాద్, నవంబర్ 26, రఘురామ కృష్ణరాజు అధికారికంగా వైసీపీ పార్లమెంటు సభ్యుడు. అయితే అనధికారికంగా ఆయన టీడీపీ, బీజేపీ అనే చెప్పాలి. నరసాపురం పార్లమెంటు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రఘురామ కృష్ణరాజు ఏపీ రాజకీయాలకే పరిమితమవుతారని అందరికీ తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఆయన ఏదో ఒక పార్టీ నుంచి పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. వీలయితే బీజేపీ?పీ లేకుంటే టీడీపీ నుంచి అయినా ఆయన పోటీ చేయక తప్పదంటున్నారు. అయితే ఆయన ముందు నుంచే ఆయన మానసికంగా, అన్ని రకాలుగా టీడీపీ ప్రిఫర్ అయి ఉన్నారనే చెప్పాలి. డామినేట్ చేయబోయి... తెలుగుదేశం పార్టీలో చేరి చివరి నిమిషంలో వైసీపీలో చేరి టిక్కెట్ పొంది నరసాపురం నుంచి పార్లమెంటు సభ్యుడిగా రఘురామ కృష్ణరాజు ఎన్నికయ్యారు. తొలి ఏడాది జగన్ తో ఆయన సంబంధాలు బాగానే ఉన్నాయి. కానీ రాజు గారి దర్పం, కమాండ్ జగన్ ముందు పనిచేయలేదంటారు. జగన్ ను ఏకవచనంతో సంభోదించడం ఆయనకు నచ్చడం లేదని చెబుతారు. జగన్ అప్పటి నుంచి రఘురామ కృష్ణరాజును దూరం పెట్టారన్నది పార్టీలో వినిపిస్తున్న టాక్. తనకంటే వయసులో చిన్నవాడిగా, తాను జగన్ కేసులో ఇరుక్కున్నప్పుడు చేసిన సాయాన్ని దృష్టిలో ఉంచుకుని రఘురామ కృష్ణరాజు డామినేట్ చేయబోయి ఇలా శత్రువుగా మారారనే వారు కూడా పార్టీలో లేకపోలేదు. ఇక్కడ వేలు పెట్టి... అయితే అది ఏపీ కథ. ఏపీ వరకూ రఘురామ కృష్ణరాజు రాజకీయాలకు పరిమితమయితే ఇక్కడ చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. కానీ తెలంగాణలో వేలు పెట్టడమే. అక్కడ కేసీఆర్ ను ఇప్పుడు రఘురామ కృష్ణరాజు గోక్కున్నట్లయింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రఘురామ కృష్ణరాజుకు స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం నోటీసులు జారీ చేసింది. అయితే ఆయన తాను పార్లమెంటు సభ్యుడినని తను నోటీసులు వేరే రూపంలో ఇవ్వాల్సి ఉంటుందని తన న్యాయవాదులతో చెప్పించినట్లు తెలిసింది. సిట్ ముందుకు రఘురామ కృష్ణరాజు విచారణకు హాజరవుతారా? లేదా? అన్నది పక్కన పెడితే తెలంగాణ పాలిటిక్స్ లో రాజు అనవసరంగా ఇరుక్కున్నారని అనిపిస్తుంది. ఢిల్లీకే పరిమితమవుతారా? బీజేపీ పెద్దలకు దగ్గరకు కావడానికి, జగన్ ను ఎదుర్కొనడానికి ఆయన తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోళ్ల కేసులో చిక్కుకున్నారు. ఎమ్మెల్యే కొనుగోళ్లకు తాను వంద కోట్లు ఇవ్వడానికి అయినా రెడీ అంటూ ఆయన అన్నారని అధికారులు అనుమానిస్తున్నారు. ఆడియో టేపుల్లోనూ, సిట్ విచారణలోనూ ఈ విషయం వెల్లడి కావడంతో ఆయన 41 ఏ సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చారు. ఈ నెల 29న సిట్ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. రఘురామ కృష్ణరాజు లేనిపోని విషయాల్లో తలదూర్చి ఇలా తలనొప్పులు తెచ్చుకుంటున్నారని ఆయనకు దగ్గరగా ఉండేవారే కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీతో తగవు పెట్టుకుని ఏపీకి దూరమయ్యారని, ఇప్పుడు కేసీఆర్ ఆగ్రహానికి లోనయి తెలంగాణలోనూ కాలుమోపలేని పరిస్థితి తెచ్చుకున్నారంటున్నారు. ఇక ఢిల్లీకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం మీద రఘురామ కృష్ణరాజు తెలంగాణలోనూ చిక్కుల్లో ఇరుక్కున్నారని ఆయన సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు.

# గెలుపే లక్ష్యంగా జగన్ అడుగులు



విజయవాడ, నవంబర్ 26,వచ్చే ఎన్నికల్లో గెలవడమే ధ్యేయంగా జగన్ ముందుకు వెళుతున్నారు. అందుకు అవసరమైతే తనకు నమ్మకమైన వారిని కూడా జగన్ పక్కన పెట్టడానికి వెనుకాడటం లేదు. అధికారం కావాలనుకున్న వారు ఎవరైనా అంతే చేస్తారంటారు. ప్రాంతీయ పార్టీకి సంబంధించిన ఏ అధినేత అయినా తనను మాటలతో మభ్యపెట్టే వారిని కొంతకాలం గుర్తించకపోవచ్చు. అయితే దీర్ఘకాలంలో అది పనిచేయదు. ఏదో ఒక రూపంలో తాను నమ్మిన వ్యక్తే పార్టీని పట్టించుకోకుండా తనకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని తెలియవచ్చు. ఇప్పుడు వైసీపీలో అదే జరిగిందంటున్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న సమయంలో జగన్ పూర్తిగా మారిపోయారంటున్నారు.. జగన్ తనను మభ్య పెడుతున్న వారిని గుర్తించి పక్కన పెట్టారంటున్నారు. ఇందులో ఎవరికీ జగన్ మినహాయింపు ఇవ్వలేదు. అలాగే ఎమ్మెల్యేలకు కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లను కేటాయించడంలో రాజీ పడే ప్రసక్తి ఉండదని అంటున్నారు. ప్రజల్లో సానుకూలత లేని ఎమ్మెల్యేలను జగన్ పక్కకు తప్పిస్తారని చెబుతున్నారు. మంత్రి కొడాలి నాని జగన్ కు అత్యంత సన్నిహితుడు. కమ్మ సామాజికవర్గమయినా జగన్ వెంటే నడిచారు. ఒక రకంగా చెప్పాలంటే కొడాలి నాని జగన్ తరుపున వాదన వినిపించే బలమైన వాయిస్ గా కనిపిస్తారు. వినిపిస్తారు. అలాంటి కొడాలి నానిని మంత్రి వర్గం నుంచి తప్పించారు. ఓకే. అది ముఖ్యమంత్రిగా జగన్ కు ఉన్న విచక్షణాధికారం. కానీ ఒక పార్టీ అధినేతగా నానిపై ఫెయిల్యూర్ అని ముద్ర వేసి ఆయనకు ఇచ్చిన పార్టీ పదవి నుంచి తప్పించడంపై ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. ఇక ఇదే సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి అంటే జగన్ నాలుక అన్నది విపక్షాల నుంచి వినిపిస్తున్న మాట. సకల శాఖల మంత్రిగా కూడా ఆయనను విపక్ష నేతలు విమర్శిస్తుంటారు. జగన్ నేరుగా చెప్పకుండా ఏ విషయాన్నైనా సజ్జల చేత చెప్పిస్తారని పార్టీలో కూడా అనుకుంటారు. జగన్ ను కలవడానికి ముందు వైసీపీ నేతలకు సజ్జలను కలవడం ఒక సంప్రదాయంగా వస్తుంది. ఒకరకంగా పార్టీలో నెంబర్ 2 అని మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి అనుకున్నా, తర్వాత తర్వాత సజ్జల ఆ నెంబర్ ను చేజిక్కించుకున్నారని అనేవారు లేకపోలేదు. అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డిని బాధ్యతల నుంచి తప్పించడం పార్టీలో చర్చనీయాంశమైంది. సజ్జలను కూడా జగన్ పక్కన ఎందుకు పెట్టారన్నది పార్టీ నేతలను పట్టి పీడిస్తున్న సందేహం. భారతీయ జనతా పార్టీకి సంబంధించినది కాదు సంకేతాలు అవేనా? మరో వైపు ప్రభుత్వాన్ని ఆర్థికంగా ఇబ్బందులు పాలకుండా గత మూడున్నరేళ్ల నుంచి ఢిల్లీ నుంచి చక్కర్లు కొడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కూడా జగన్ స్పేర్ చేయలేదు. ఆయనను కూడా కర్నూలు, నంద్యాల జిల్లాల సమన్వయ బాధ్యతల నుంచి తప్పించారు. పని వత్తిడి అని తప్పించారంటే అదీ కాదనుకోవాలి. సొంత జిల్లాలోనే బుగ్గన సమన్వయం చేసుకోలేకపోతున్నారని నివేదికలు అందడంతో ఆయనను పక్కన పెట్టారని చెబుతున్నారు. ఇక మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, పుష్ప శ్రీవాణి, అవంతి శ్రీనివాస్ లను కూడా జగన్ జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించారు. ఒకరకంగా తాను ఎన్నికల్లో గెలవడానికే ప్రాధాన్యత ఇస్తానని, వ్యక్తులకు ప్రయారిటీ ఇవ్వనని జగన్ పార్టీ నేతలకు సంకేతాన్ని పంపినట్లయింది. వీరిలో కొందరు తమంతట తాము అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని కోరగా, మరికొందరిని మాత్రం పనితీరు ఆధారంగానే తప్పించారని చెబుతున్నారు. మొత్తం మీద రానున్న కాలంలో జగన్ పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న అధికారులు

ప్రకాశం ప్రకాశంజిల్లా జరుగుమల్లిలో అక్రమంగా ఇసుక తరలించటానికి జె.పి.కంపిని చేసిన ప్రయత్నాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో అడ్డుకున్నారు.తమకు ఇసుక తరలించేందుకు అనుమతి ఉందంటూ గ్రామ సమీపంలో ఉన్న ఏటినుండి అక్రమంగా ఇసుక తరలించేందుకు ఒక జె.సి.బి. తోపాటు ఇరవై ట్రాక్టర్ల తో వచ్చి ఇసుకను తరలించడానికి ప్రయత్నం చేశారు. ఇసుక తరిలింపునకు అనుమతులు ఉన్నాయా అని వారిని గ్రామ సర్పంచ్, ఎం.పి.టి.సి. నిలదీయగా వారు అనుమతులు చూపించకుండా హడావిడి చేయడంతో ఇసుక తరలింపును అడ్డగించి ఈ విషయాన్ని సింగరాయకొండ సి.ఐ. రంగనాథ్ దృష్టికితీసుకెళ్లారు. స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని అనుమతి పత్రాలు చూపించాల్సిందిగా ఇసుక తరలింపు దారులను కోరారు. వారిదగ్గర ఎటువంటి అనుమతిపత్రాలు లేకపోగా సరైన సమాదానంచెప్పలేని పరిస్థితి నెలకొంది. దింతో స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తమగ్రామంలో ఉన్న ఇసుకను రీచ్ నుండి తరలించడానికి మా గ్రామస్తులం ఎట్టిపరిస్థితుల్లోనూ అంగరించమని వారు స్పష్టంచేశారు. ఇప్పటికే గ్రామంలోని భూగర్భజలాలు అడుగంటాయని రాబోవు రోజుల్లో నీటి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు చేస్తూ చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే తగిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# కృష్ణాలో జోగి వర్సెస్ వసంత





విజయవాడ, నవంబర్ 26, వసంత నాగేశ్వరరావు సీనియర్ నేత. ఎంతో అనుభవమున్న నాయకుడు. ఆయన నోటి నుంచి చంద్రబాబును ఎప్పుడూ పొగడలేదు. ఎన్టీఆర్ హయాంలో హోంమంత్రిగా పనిచేసిన వసంత నాగేశ్వరరావు ఆ తర్వాత కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం రాజకీయం చేశారు. నందిగామ నియోజకవర్గంలో దేవనేని కుటుంబాన్ని ఎదుర్కొనే నేతగా పేరొందారు. దేవినేని రమణ, దేవినేని ఉమలను ఆయన నందిగామలో ఓడించలేకపోయారు. ఆయన వయసు మీదపడటంతో తన రాజకీయ వారసత్వాన్ని కుమారుడు వసంత కృష్ణ ప్రసాద్ కు అప్పగించారు. వసంత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో చేరి టిక్కెట్ కోసం ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. నందిగామ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం కావడంతో మైలవరానికి దేవినేని కుటుంబం షిఫ్ట్ అయింది. వసంత ఫ్యామిలీ కూడా సేమ్ అదే పంథాను అనుసరించింది. మైలవరం నియోజకవర్గం కమ్మ సామాజికవర్గానికి పెట్టని కోట. ఈ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి కమ్మ సామాజికవర్గం నుంచి మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అందుకే నందిగామ రిజర్వ్‌డ్ కావడంతో ఇరు కుటుంబాలు మైలవరానికి మారిపోయాయి.కానీ టీడీపీలో దేవినేని ఉమామహేశ్వరరావు ఉండటంతో ఆ పార్టీలో వసంతకు ఎప్పటికీ ఛాన్స్ రాదు. అది తెలిసే 2019 ఎన్నికలకు ముందు ఆయన వైసీపీలో చేరి మైలవరం టిక్కెట్ సాధించుకున్నారు. జగన్ హవా కావచ్చు. దేవినేని పై ఉన్న అసంతృప్తి కావచ్చు. సుదీర్ఘకాలం తర్వాత వసంత కుటుంబం అసెంబ్లీలోకి కాలుమోపింది. అయితే మొన్నటి వరకూ వైసీపీ హైకమాండ్ పై వసంత కృష్ణ ప్రసాద్ తండ్రి వసంత నాగేశ్వరరావుకు సాఫ్ట్ కార్నర్ ఉండేది. తన కొడుకును ఎమ్మెల్యేను చేసింది వైసీపీయేనంటూ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించేవారు. జగన్ పై కూడా ప్రశంసలు కురిపించేవారు.భారతీయ జనతా పార్టీకి సంబంధించినది కాదు జోగికి మంత్రి పదవి ఇచ్చినందుకేనా? కానీ ఉన్నట్లుండి ఆయన ఛేంజ్ అయ్యారు. దానికి కారణం మంత్రి జోగి రమేష్ కారణమని చెబుతున్నారు. కొడాలి నానిని మంత్రివర్గం నుంచి తీసిన తర్వాత ఆ సామాజికవర్గం కోటాలో తన కుమారుడికి మంత్రి పదవి వస్తుందని గట్టిగా వసంత నాగేశ్వరరావు నమ్మారు. కానీ రాలేదు. తన కుమారుడికి మంత్రి పదవి రాకపోయినా పరవాలేదు కానీ జోగి రమేష్ కు మంత్రి పదవి రాకూడదని గట్టిగా భావించారు. తన కుమారుడికి మైలవరంలో చికాకుగా మారిన జోగి రమేష్ కు మంత్రి పదవి దక్కుతుందని పెద్దాయన ఊహించలేదట. జోగి లబ వసంత.... జోగి రమేష్ కు మంత్రి పదవి రావడంతో వసంత నాగేశ్వరరావు మదిలో జగన్ పట్ల నెగిటివ్ భావం ఏర్పడింది. అందుకే కమ్మ సామాజికవర్గం అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. మైలవరం నియోజకవర్గం జోగి రమేష్ సొంతం. 2014 ఎన్నికల్లో ఆయన మైలవరం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి దేవినేని ఉమ చేతిలో ఓటమి పాలయ్యారు. అయినా తన అనుచరగణాన్ని మాత్రం ఇప్పటికీ లైమ్‌లైట్ లోనే ఉంచుతున్నారు. తాను పెదన నియోజకవర్గం నుంచి గెలిచినా దృష్టి మాత్రం మైలవరం మీదనే. సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను చికాకు పుట్టిస్తున్న కారణంగానే వసంత నాగేశ్వరరావుకు ఎక్కడో కాలిందట. అందుకే కమ్మ సామాజికవర్గం వనభోజనాల్లో ఇలా కామెంట్స్ చేశారని, జోగిరమేష్ కు కాకుండా మరొకరికి జిల్లాలో మంత్రి పదవి ఇచ్చి ఉంటే ఇలా మాట్లాడే ఉండేవారు కాదని, జగన్ ను కార్నర్ చేసే వారు కాదన్నది పార్టీలో వినిపిస్తున్న టాక్.

### గుడివాడ పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఉద్రిక్తత

గుడివాడ గుడివాడ పురపాలక సంఘం హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. గండిపడిన పురపాలక సంఘ త్రాగునీటి చెరువును పరిశీలించేందుకు జనసేన పార్టీ శ్రేణులు వచ్చారు. జనసేన నేతలు, హెడ్ వాటర్ వర్క్స్ లోపలకు రాకుండా సిబ్బంది గేట్లకు తాళాలు వేసారు. తమను లోపలికి అనుమతించాలంటూ జనసేన పార్టీ నేతలు నినాదాలు చేసారు. గేట్లను తెరవకపోవడంతో, హెడ్ వాటర్ వర్క్స్ ప్రధాన గేటు తాళాలు పగల కొట్టి జనసేన పార్టీ నేతలు లోపలికి వెళ్లారు. త్రాగునీరు అందించే ప్రధాన చెరువుకు గండిపడి ఏడాది గడుస్తున్నా, , నేటి వరకు మరమ్మతులు శూన్యమని వారన్నారు. బూతులు వద్దు గుడివాడ అభివృద్ధి చేసి చూపించాలంటూ కొడాలి నాని పై ఆగ్రహం వ్యక్తం చేసారు.

# విద్యార్థుల మధ్య ఘర్షణ

### ఇద్దరికి గాయాలు

శ్రీకాకుళంరాజాం మున్సిపాలిటీ పరిదిలో గల డోలపేట గ్రామ హైస్కూల్ వెనుక విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. డోలపేట గ్రామంలో గల హై స్కూల్ కి సంబంధించిన విద్యార్థులు మధ్య ఘర్షణ చేలరేగడంలో ఒక వర్గానికి మద్దతుగా అదే గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి వెళ్లాడు. ఇరువర్గాలు రాళ్లు కర్రలతో దాడులకు దిగారు. ఈ కొట్లాటలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. గాయాలయిన విద్యార్థులను రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రైలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

తణుకు తణుకు వద్ద రైలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. తణుకు బస్ స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ఇద్దరు తీవ్రగాయాలతో మృతి చెందారు. భీమవరం వైపు లేదా నిడదవోలు వైపు వెళ్లే రైలు బస్ స్టేషన్ లోనికి వెళ్లేందుకు లేదా బస్ స్టేషన్ నుంచి పట్టణంలోనికి వెళ్లేందుకు ఇద్దరు వ్యక్తులు పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్ల మరమ్మత్తుల కోసం యాప్

విజయవాడ, నవంబర్ 26, రోడ్లపై గుంతలు పడితే నేరుగా యాప్ లోనే ఫిర్యాదు చేసే విధానాన్ని ఏపీ సర్కార్ తీసుకురానుంది. ఇందుకు సంబంధించిన యాప్ రూపకల్పనను నెలరోజుల్లో సిద్ధం చేయాలని సీఎం జగన్ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. అంతే కాదు యాప్ రూపకల్పనను చేసి రియల్ టైం మానిటరింగ్ చేపట్టాలని సీఎం జగన్ అధికారులకు స్పష్టం చేశారు. ఏపీలో రోడ్ల పరిస్థితిపై ప్రజానీకంలో అసహనం వ్యక్తం అవుతుంది. నిధుల సమస్యతో ప్రభుత్వం దెబ్బ తిన్న రోడ్లను తాత్కాలికంగా పూడ్చి కొంత మేర ప్రజలకు అనువుగా తీర్చిదిద్దుతోంది. పూర్తిగా పాడైన రోడ్లను కొత్తగా నిర్మిస్తోంది. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సమీక్షలో సీఎం జగన్ రోడ్ల పరిస్థితులపై అధికారులకు పలు సూచనలు చేశారు. నగరాలు, పట్టణాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి ,ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియచేసేందుకు వీలుగా ప్రత్యేక యాప్ రూపకల్పన చేయాలని అధికారులకు సూచించారు. నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి తీసుకువచ్చేందుకు వీలుటుందని జగన్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలంలో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ఈమేరకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక యాప్ రూపొందించే బాధ్యతను పట్టణాభివృద్ధి శాఖకు అప్పగించారు సీఎం జగన్."ఏపీ సీఎం ఎంఎస్" (ఏపీ కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేసేందుకు వీలుగా రూపకల్పన ఉండాలన్నారు సీఎం జగన్. మరో నెల రోజుల్లో యాప్ ను సిద్ధం చేయాలన్నారు. రోడ్లపై గుంతలు, రోడ్లకు మరమ్మతులు మాత్రమే కాదు. పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు, నిర్వహణ, ఫుట్‌పాత్స్, మురుగు కాల్వల్లో పూడిక తొలగింపు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు, వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వహణ అంశాల పై యాప్ ద్వారా రియల్ టైం మానిటరింగ్ చేసేందుకు అవసరం అయిన అన్ని చర్యలు ఉండాలన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలికసదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్న సీఎం, వార్డు సెక్రటరీలు తమ పరిధిలో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి 12 గంటలవరకూ తనిఖీలు చేయాలన్నారు. తమ పరిధిలోని సుమారు 6?7 కి.మీ. మేర రోడ్ల పై నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ఫోటో తీసి యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలని గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పౌరులకూ ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించాలని సూచించారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కూడా తమ దృష్టికి వచ్చిన అంశాలను యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని జగన్ అభిప్రాయపడ్డారు. ఎప్పటికప్పుడు ఈ సమస్యలు సంబంధిత విభాగాలకు.. అక్కడ నుంచి పరిష్కారాలు నివేదించిన ప్రతి సమస్య పరిష్కారంపై మానిటరింగ్

జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.మున్సిపల్ సర్వీసుల కోసం నగరాలు, పట్టణాల్లో తీసుకువస్తున్న యాప్‌ను గ్రామాల్లో కూడా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. నగరాల్లో, పట్టణాల్లో రోడ్లు, మురుగునీటి కాల్వలు సహా ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణ పూర్తిగా మెరుగుపడాలన్నారు. యాప్ ద్వారా వచ్చే గ్రీవెన్స్‌ను పరిష్కరించే వ్యవస్థ బలోపేతంగా ఉండాలన్న సీఎం, వర్షాకాలం సహా అన్ని కాలాల్లోనూ బాగుండేలా రోడ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీ అంశం పై కూడా దృష్టిపెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీర్ఘకాలం మన్నే పద్ధతిలో రోడ్ల నిర్మాణం ఉండాలన్నారు.

## ఆందోళనకు దిగిన న్యాయవాదులు

విజయవాడ, నవంబర్ 26, ఏపీ హైకోర్టుకు చెందిన న్యాయమూర్తుల బదిలీలను నిరసిస్తూ న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుంచి న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి.రమేశ్ బదిలీ సరికాదని న్యాయవాదులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ మేరకు హైకోర్టులో విధులు బహిష్కరించి న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీ ప్రతిపాదన వివక్షకు సంకేతమని ఆరోపించారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి బదిలీని వెనక్కి తీసుకున్నారని డిమాండ్ చేశారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలపై లాయర్లు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తరాది, దక్షిణాది న్యాయమూర్తుల పట్ల సుప్రీంకోర్టు కొలీజియం వివక్ష చూపుతోందని లాయర్లు విమర్శించారు. విధులు బహిష్కరించాలని ఏపీ బార్ కౌన్సిల్ నిర్ణయించటంతో న్యాయవాదులంతా హైకోర్టు వద్ద ఆందోళన చేశారు. దేశంలోని వివిధ హైకోర్టుల నుంచి ఏడుగురు న్యాయమూర్తులను ఇతర హైకోర్టులకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం గురువారం సిఫార్సు చేసింది. ఇందులో తెలంగాణ హైకోర్టు నుంచి ముగ్గురు, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ హైకోర్టుల నుంచి ఇద్దరి చొప్పున న్యాయమూర్తులున్నారు. తెలంగాణ హైకోర్టు నుంచి జస్టిస్ కన్నెగంటి లలితను కర్ణాటక హైకోర్టుకు, జస్టిస్ డాక్టర్ డి.నాగార్జునను మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ ఏ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుంచి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ డి.రమేష్‌ను అలహాబాద్ హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు నుంచి జస్టిస్ వి.ఎం.వేలుమణిని కలకత్తా హైకోర్టుకు, జస్టిస్ టి.రాజాను రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుతో పాటు పలు రాష్ట్రాల హైకోర్టు జడ్జిలను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. దేశవ్యాప్తంగా మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ కొలిజియం ఆ మేరకు సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు చెందిన ముగ్గురు న్యాయమూర్తులు జస్టిస్ ఎ.అభిషేక్ రెడ్డి, జస్టిస్ లలిత కన్నెగంటి, జస్టిస్ డాక్టర్ డి.నాగార్జున్ ను బదిలీ చేశారు. జస్టిస్ ఎ.అభిషేక్ రెడ్డిని పాట్నా హైకోర్టుకు బదిలీ చేయగా, జస్టిస్ లలిత కన్నెగంటి, జస్టిస్ డాక్టర్ డి.నాగార్జున్ ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. ఏపీ హైకోర్టుకు చెందిన జస్టిస్ భట్టు దేవానంద్ ను మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ డి.రమేష్ ను అలహాబాద్ హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టుకు చెందిన జస్టిస్ వి.ఎం. వెలుమణి కలకత్తా హైకోర్టుకు, టి.రాజాను రాజస్థాన్ హైకోర్టుకు కొలీజియం బదిలీ చేసింది. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదం తెలిపారు. తెలంగాణ న్యాయమూర్తుల బదిలీని నిరసిస్తూ ఇటీవల హైకోర్టు న్యాయవాదుల ఆందోళన చేపట్టారు. జస్టిస్ ఎ.అభిషేక్ రెడ్డిని పాట్నా హైకోర్టుకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయానికి వ్యతిరేకించారు. జస్టిస్ అభిషేక్ రెడ్డి బదిలీ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు తమ నిరసనలు కొనసాగిస్తామని న్యాయవాదులు తేల్చి చెప్పారు. సిటీ సివిల్ కోర్టులో లాయర్లు విధులు బహిష్కరించి ఆందోళన చేశారు. జస్టిస్ అభిషేక్ రెడ్డి బదిలీని నిలిపివేయాలని లాయర్లు డిమాండ్ చేశారు. అలాగే న్యాయమూర్తుల బదిలీకి తగిన మార్గదర్శకాలను రూపొందించాలని టీహెచ్ సీఏఏ అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్ చేశారు. పిక్ అండ్ సెలెక్ట్ పద్ధతి న్యాయమూర్తుల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. ఇలా ఆకస్మిక బదిలీలను చేపడితే జడ్జిలు నిర్భయంగా, స్వతంత్రంగా పనిచేయలేరని ఆయన తెలిపారు. కొలీజియం నిర్ణయంపై హైకోర్టు న్యాయవాదులు ఆందోళన చెందుతున్నారన్నారు.

## మొసలి కలకలం

కర్నూలు కర్నూలు జిల్లా హోలగుంద మండలం మార్లమడికి గ్రామ సమీపంలోని ప్రవహిస్తున్న ఆంధ్ర -కర్నాటక సరిహద్దు అయినా వేదావతి నది (హగరి) ఒడ్డన మొసలి సంచిరిస్తుండంతో నది తీర గ్రామ ప్రజలు, రైతులు భయాందోళనకు గురవతున్నారు. గత రెండు రోజులుగా నది పరిశీరాలలోకి వెళ్ళలేని పరిస్థితి ఎర్పడందని ప్రజలు వాపోయారు. నది ఒడ్డున సంచిరిస్తున్నా మొసలి వీడియోలను యువకులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తుడంతో మరింత ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నది తీరాన సంచిరిస్తున్న మొసలి ను సంబంధిత అధికారులు పట్టుకుని తమ ప్రాణాలు ను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## వసంత కృష్ణ ప్రసాదు పై మాజీ మంత్రి ఫైర్

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పై మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. దేవినేని మాట్లాడుతూ ఒక టీవీ చానెల్ ఇంటర్వ్యూలో వసంత కృష్ణ ప్రసాదు పిచ్చి ముండా కొడకా అనే పదం వాడాడు. ఇదేనా నీ తండ్రి నీకు నేర్పిన సంస్కారమని ప్రశ్నించారు. మీ తండ్రీ కొడుకులు రాజకీయ వ్యభిచారులు. 2024 లో బట్టలు విప్పడం కాదు,ఇప్పటికే నువ్వు బట్టలు విప్పుకుని తిరుగుతున్నావు. అందుకే నీ తండ్రిని రోడ్డుకు లాగావని అన్నారు. సజ్జల దగ్గరకు వెళ్ళి చేతులు కట్టుకున్నావు. సజ్జలని పెద్దాయన అంటావా?ఎవడికి పెద్ద?సాక్షి లో గుమాస్తా సజ్జల. రోజులో మూడు పార్టీలు మారే ఊసరవెల్లివని ఆరోపించారు.

## తాడికొండ నుంచి డొక్కాకు లైన్ క్లియర్



గుంటూరు, నవంబర్ 26, తాడికొండ వైఎస్ఆర్‌సీపీ రాజకీయం కొలిక్కి వచ్చేసినట్లయిది. నియోజకవర్గానికి పర్యవేక్షకుడిగా నియమితుడయిన ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ .. ఇప్పుడు జిల్లా పార్టీ కూడా అద్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ పరిణామంతో తాడికొండ అభ్యర్థి డొక్కా మాణిక్య వరప్రసాదేనని తేలిపోయిందని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు ఓ అంచనాకు వచ్చాయి. వైఎస్ఆర్‌సీపీ నుండి తాడికొండ శాసనసభ్యురాలుగా ఉండవల్లి శ్రీదేవి 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఆమె ఆది నుండి వివాదాల్లో వ్యక్తిగా నిలిచారు. ఎన్నికల ముందు రాజకీయాల్లోకి వచ్చిన ఆమె ను సీఎం జగన్ స్వయంగా పార్టీలోకి తీసుకువచ్చారు. హైదరాబాద్ లో వైద్య రంగంలో ఉన్న ఆమె రాజకీయా పట్ల ఆసక్తి ఉండటంతో వైసీపీ పార్టిలో చేరి రిజర్వ్‌డ్ నియోజకవర్గం అయిన తాడికొండ నుండి పోటీ చేసిన తొలి సారే విజయం సాదించారు. ఆమె ఎంత తొందరగా రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యారో అంతే వేగంగా వివాదాల్లో కూడా చిక్కుకున్నారు. నియోజవర్గంలో స్దానికుడయిన బాపట్ల ఎంపీ నందిగం సురేష్ తో శ్రీదేవికి విభేదాలు వచ్చాయి. బాపట్ల ఎంపీగా గెలిచిన నందిగం సురేష్, తన నియోజకవర్గ వ్యవహారాల్లో వేలు పెట్టడంపై శ్రీదేవి అభ్యంతరం తెలిపారు. దీంతో రెండు వర్గాలు నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం చేసిన ప్రయత్నాలు కలకలం రేపాయి. అదే సమయంలో ఇసుక వ్యవహారంలో కూడా సురేష్ అనుచరులు ఇష్టాను సారంగా వ్యవహరించటం పై శ్రీదేవి వర్గం బహిరంగంగానే విమర్శలు చేసింది. దీంతో అదిష్టానం వీరి వ్యవహారంలో జోక్యం చేసుకొని సర్దుబాటు చేసింది.అయితే అది ఎంతో సేపు ఆగలేదు. అదే సమయంలో నియోజకవర్గంలో బ్యానర్ల వ్యవహారం తెరమీదకు వచ్చింది. పార్టీ తరపున ఏర్పాటు చేసే బ్యానర్లలో తన ఫోటో లేకపోవటం పై ఎమ్మెల్యే శ్రీదేవి అభ్యంతరం తెలిపారు. అంతే కాదు నియోజకవర్గానికి పార్టీ నాయకులు వస్తే, ప్రోటోకాల్ ప్రకారం తనకు సమాచారం ఇవ్వకుండా రావటం పై కూడ శ్రీదేవి బహిరంగంగానే నిరసన వ్యక్తం చేశారు. ఇలా వరుసగా వివాదాలు తెరమీదకు వచ్చిన సందర్భంలోనే పేకాట క్లబ్ వ్యవహారం కూడా తీవ్ర సంచలనంగా మారింది. ఒక ప్రైవేట్ విల్లాలో జరిగిన పేకాట క్లబ్ వ్యవహారం తీవ్ర సంచలనం రేకెత్తించింది.దీంతో వరుస వివాదాల్లో ఎమ్మెల్యే పార్టీకి కూడ తలనొప్పిగా మారారు. ఈ సమయంలోనే తాడికొండ నియోజకవర్గానికి పర్యవేక్షకుడిగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ను జగన్ నియమించారు.ఈ వ్యవహారం పై కూడా శ్రీదేవి వర్గం నిరసన వెలిబుచ్చింది. స్వయంగా డొక్కాను కూడ శ్రీదేవి వర్గం ఎదురించి,ఘోరావ్ చేసింది. పార్టీ పెద్దలు కూడ డొక్కాకు మద్దతు ఇవ్వటంతో,శ్రీదేవి వర్గం సైలెంట్ కాక తప్పలేదు.టీడీపీ నుండి వైసీపీ తీర్థం పుచ్చుకున్న డొక్కా మాణిక్య వరప్రసాద్, పార్టీ మారిన తరువాత ఎమ్మెల్సీగా పదవిని దక్కించుకున్నారు. ఆ తరువాత ఆయన తాడికొండ నియోజకవర్గం కు పర్యవేక్షుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు గుంటూరు జిల్లా పార్టీకి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. గతంలో గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత ఉన్నారు. తనకు పదవి వద్దని ఆమె తేల్చారు. దీంతో ఆ స్దానంలో అదే సామాజిక వర్గానికి చెందిన డొక్కాను పార్టి నియమించింది. దీంతో ఈ విదంగా డొక్కా తాడికొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు లైన్ క్లియర్ అయ్యిందని పార్టి వర్గాల్లో చర్చ జరుగుతుంది.

## నేడు భారత మాజీ ప్రధాని వీపీ సింగ్ వర్ధంతి



విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ భారతీయ రాజకీయ నాయకుడు, భారతదేశ ఏడవ ప్రధానమంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిన ప్రధాని. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించాడు. అతను డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులో విద్యాభ్యాసం చేసాడు. అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. అతను 1971 లో లోక్‌సభకు ఎన్నికయ్యాడు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా ఎన్నుకోబడ్డాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకోబడినప్పుడు, ఇందిరా గాంధీ అతనిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించింది. ముఖ్యమంత్రిగా (1980?82) అతను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని నైఋతి ప్రాంత జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా తీవ్రమైన సమస్య అయిన బందిపోటు దొంగతనాలను తగ్గించే కార్యక్రమాలు చేసాడు. సమస్యను అదుపుచేసే క్రమంలో వ్యక్తిగత వైఫల్యం పొందినందుకు గాను రాజీనామా చేసినపుడు, అతను జాతీయ స్థాయిలో మంచి పేరు పొందాడు. 1983 లో ఈ ప్రాంతంలో అత్యంత భయానకమైన బందిపోటు దొంగలు లొంగిపోవటాన్ని అతను వ్యక్తిగతంగా పర్యవేక్షించినపుడు కూడా జాతీయ ప్రచారాన్ని పొందాడు. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్ అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అతను అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నుకయ్యాడు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపించాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షుడైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. నేషనల్ ఫ్రంటు వారి మిత్ర పక్షాలతో కలసి కనీస మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది.పార్లమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమావేశంలో సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా దేవీలాల్ ను ప్రతిపాదించాడు. రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా స్వచ్ఛమైన ప్రత్యామ్నాయంగా సింగ్ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలని కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు భావించినప్పటికీ అతను దేవీలాల్ ను ప్రతిపాదించాడు. చౌధురి దేవీలాల్ హర్యానా లోని జాట్ వర్గానికి చెందిన నాయకుడు. అతను ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని త్రోసిపుచ్చాడు. కానీ ప్రభుత్వానికి "ఎల్డర్ అంకుల్" గా

ఉండటానికి మొగ్గు చూపాడు. అపుడు వి.పి.సింగ్ ప్రధానమంత్రి అయ్యాడు. వి.పి.సింగ్ 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాడు. వి.పి. సింగ్ 1989 డిసెంబరు 2 నుండి 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధానమంత్రిగా పనిచేసాడు. ఇంతలో, భారతీయ జనతా పార్టీ తన అజెండా ముందుకు తెచ్చింది. వాస్తవానికి బాబ్రీ మసీదు ఉన్న స్థానం శ్రీరామజన్మస్థానం అంటూ 1982లోనే విశ్వహిందూ పరిషత్ రామజన్మభూమి ఉద్యమాన్ని చేపట్టింది. 1989లో జరిగిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో దీనిపై ఒక తీర్మానం చేసి ఆమోదించారు. 1989లో ఈ ఉద్యమం మరింత ఊపందుకుంది. 1990లో ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అద్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ ప్రమోద్ మహాజన్ తో కలసి రథయాత్ర చేయాలని నిర్ణయించాడు. 10,000 కిలోమీటర్ల రథయాత్ర చేసి అక్టోబర్ 30న అయోధ్య చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్న రథయాత్ర అయోధ్యకు చేరక ముందే సమస్తిపూర్ వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అధ్వానీ అరెస్టుకు సింగ్ ఆదేశించాడు. అధ్వానీ రథయాత్ర ఆగిపోయింది. కరసేవను అధ్వానీ వాయిదా వేసుకున్నాడు. దీని ఫలితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడంతో లోక్‌సభలో సింగ్ అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నాడు. అతను ఉన్నతమైన నైతిక విలువలతో దేశ లౌకికవాదంకోసం నిలబడ్డాననీ, తన బలంతో బాబ్రీ మసీదును కాపాడగలిగానని, ఇది ప్రాథమిక సూత్రాలను సమర్థిస్తుందని తెలిపాడు. అతను 142?346 ఓట్లతో అవిశ్వాసంలో ఓడిపోయే ముందు "మీరు ఎటువండి భారతదేశాన్ని కోరుకుటున్నారు?" అని విపక్షాలను పార్లమెంటులో ప్రశ్నించాడు. నేషనల్ ఫ్రంటులోని కొన్ని పార్టీలు, వామపక్షాలు మాత్రమే అతనిని సమర్థించాయి. సింగ్ 1990 నవంబరు 7 న తన పదవికి రాజీనామా చేసాడు. వి.పి.సింగ్ ఎముకల మజ్జ క్యాన్సర్, మూత్రపిండాల వైఫల్యంతో బాధపడి 2008 నవంబరు 27 న న్యూఢిల్లీ లోని అపోలో ఆసుపత్రిలో మరణించాడు. 2008 నవంబరు 29 న అలహాబాదు లోని గంగా నదీ తీరంలో దహనం చేసారు.అతని కుమారుడు అజేయ సింగ్ అంత్యక్రియలను నిర్వహించాడు.

## దర్యాప్తు సంస్థలపై కేసులు...

### కొత్త ట్రెండ్ లో ప్రభుత్వాలు

విజయవాడ, నవంబర్ 26, (న్యూస్ పల్స్)దర్యాప్తు సంస్థలంటే ఇక రాజకీయ నాయకులకు భయం పోయిందా? వాటి దూకుడుకు అడ్డు కట్ట వేసే కిటుకు వారు కనిపెట్టేశారా? అంటే ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే ఔననే అనాల్సి వస్తుంది. దర్యాప్తు సంస్థల దూకుడును అరికట్టడానికి ఏం చేయాలో మాత్రం ముందుగా ఏపీ ముఖ్యమంత్రి జగన్ దారి చూపారని చెప్పాలి. ఆ తరువాత దానినే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాలో అవుతున్నారు. రాజకీయ అవసరాలకు, ప్రయోజనాలకు దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వరుసగా జరుగుతున్న సంఘటనలు ఆ ఆరోపణలను బలపరిచేవిగానే ఉన్నాయి. వాస్తవానికి ప్రస్తుతం తెలంగాణలో పరిస్థితి చూస్తుంటే.. రాష్ట్రంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్, రాష్ట్రంలోని తెరాస సర్కార్ మధ్య యుద్ధం జరుగుతున్నదా అన్నట్లుగానే ఉంది. కేంద్రం తెరాస నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులకు పాల్పడుతోందన్న ఆరోపణలు ఎదుర్కొంటుంటే.. తెరాస కేంద్రం నేతలు లక్ష్యంగా ఏకంగా ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. మొత్తం మీద రాజకీయ పంజరంలో దర్యాప్తు సంస్థలు బందీ అయిపోయాన్న భావన మాత్రం సామాన్య జనంలో బలంగా ఏర్పడిందనడంలో సందేహం లేదు. ఇక దర్యాప్తు సంస్థల తనిఖీలు, దాడులు, సోదాలను ఎదురుదాడితోనే ఎదుర్కొవాలన్న నిర్ణయానికి రాజకీయ పార్టీలు వచ్చేశాయని చెప్పక తప్పదు.దర్యాప్తు సంస్థల అధికారులపై ఎదురు కేసులు పెట్టడం ద్వారా దర్యాప్తును నీరుగార్చడం, లేదా జాప్యం అయ్యేలా చూడటం అన్న ఎత్తుగడను రాజకీయ పార్టీలు అనుసరిస్తున్నాయి. ఈ ధోరణి వైసీపీ సర్కార్ పాలనలోని ఏపీలో తొలుత మొదలైందని చెప్పాలి. వైఎస్ వివేకా హత్య కేసు ఏపీ సర్కార్ కు ఇష్టం లేకపోయినా సర్కార్ ప్రమేయం లేకుండా నేరుగా హై కోర్టు సీబీఐకి అప్పగించింది. కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టీ పట్టడంతోనే తీగలు లాగేసింది.. డొంకలు వరకూ దర్యాప్తు చేరిపోయింది. వివేకా హత్య వెనుక సూత్రధారులు ఇక వెలుగులోనికి వచ్చేసినట్లు అన్న పరిస్థితి ఏర్పడింది. అప్పుడు మొదలైంది సీబీఐ అధికారులపై ఎదురు కేసులు పెట్టడమనే ప్రక్రియ. అలాగే దాడుల ప్రక్రియ. దీంతో కొలిక్కి వచ్చిందనుకున్న దర్యాప్తు పురోగతి మందగించింది.దీంతో స్వయంగా సీబీఐయే హైకోర్టుకు తమపై ప్రైవేటు ఫిర్యాదులు దాఖలు చేస్తున్నారనీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే దర్యాప్తు ముందుకు సాగే అవకాశం లేదనీ చెప్పుకుంది. చివరకు వివేకా హత్య కేసు విచారణ ఏపీ బయట జరిగేలా ఉత్తర్వులు ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని సుప్రీం కోర్టుకు కూడా విన్నవించుకుంది.ఇక ఇప్పుడు తెలంగాణలో కూడా కేంద్ర దర్యాప్తు సంస్థల దూకుడును సరిగ్గా అలాగే అడ్డుకోవాలని కేసీఆర్ తమ పార్టీ నేతలకు సూచించారు. దర్యాప్తు సంస్థలపై తిరగబడండని ఏకంగా పిలుపు నిచ్చారు. మంత్రి మల్లారెడ్డి కేసీఆర్ చెప్పింది అమలులో పెట్టేశారు కూడా. తన నివాసాలు కార్యాలయాలు, అలాగే తన బంధువుల నివాసాలు, కార్యాలయాలపై ఐటీ అధికారులు ఏకకాలంలో జరిపిన సోదాలను రాజకీయ కక్ష పూరితమైనవేనని ఆరోపించడమే కాకుండా తన కుమారుడిపై ఐటీ అధికారులు చేయి చేసుకున్నారంటూ ఆరోపణలకు గుప్పించారు.ఆస్పత్రి పాలైన కుమారుడిని చూడనీయడం లేదంటూ తన ఆస్పత్రి ముందే ధర్నాకు దిగారు. అంతే కాదు తన కుమారుడిపై ఒత్తిడి తీసుకువచ్చి ఐటీ అధికారులు కొన్ని కాగితాలపై బలవంతంగా సంతకాలు తీసుకున్నారని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదుపై ఐటీ అధికారపై కేసు నమోదైంది. మొత్తం మీద కేంద్ర దర్యాప్తు సంస్థలు రాజకీయ క్రీడలో పావులుగా మారిపోయి దిక్కు తోచని పరిస్థితుల్లో పడిన పరిస్థితి తెలుగు రాష్ట్రాలలో కనిపిస్తోంది. దీంతో దర్యాప్తు సంస్థలు సజావుగా తమ పని కొనసాగించే పరిస్థితి అయితే తెలుగు రాష్ట్రాలలో కనిపించడం లేదు. ఇందుకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

## సూర్యప్రభ వాహనంపై శ్రీ సూర్యనారాయణ స్వామి అలంకారంలో శ్రీ పద్మావతి

తిరుచానూరు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం అమ్మవారు శ్రీ సూర్యనారాయణ స్వామివారి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. లక్ష్మి సమేతుడైన శ్రీమన్నారాయణుడు సూర్యమండలాంతర్గతుడై వెలుగొందుతున్నాడని ఉపనిషత్తులు పేర్కొంటున్నాయి. సూర్యభగవానుని కిరణస్పర్శతో పద్మాలు వికసిస్తాయి. అలాంటి పద్మాలే లక్ష్మికి నివాసస్థానాలు. సూర్యప్రభ వాహనంలో అమ్మవారి దర్శనం ఆరోగ్యం, ఐశ్వర్యం, సత్సంతానం, సుజ్ఞానం మొదలైన ఫలాలను పరిపూర్ణంగా ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. వాహనసేవల్లో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, చంద్రగిరి ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోర్డు సభ్యులు శ్రీ పోకల అశోక్ కుమార్ శ్రీ రాములు, జేఈవో శ్రీ వీర బ్రహ్మం దంపతులు పాల్గొన్నారు.



# 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి కాయం



**వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారు**
**ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు**
**బద్వేలు తెలుగుదేశం సీనియర్ నాయకుడు**
**వడ్లపూడి నాగభూషణంఆల్ తండ్రి వడ్లపూడి**
**సత్యనారాయణ దివంగత ఎన్టీఆర్ సన్నితుడు**





బద్వేలు . 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ కేతనం ఎగురవేయడం ఖాయమని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల పూటి నాగభూషణం ధీమా వ్యక్తపరిచారు ఈయన తండ్రి వడ్లపూడి సత్యనారాయణ ఎన్టీఆర్కు అత్యంత సన్నిహితులు ఈయన మొదటినుంచి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకుడు నాగభూషణం మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని ఆయన తెలిపారు వైకాపా మూడున్నర సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని ఆయన పేర్కొన్నారు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు ఆయన ఆరోపించారు సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని ఆయన ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు నిరుద్యోగులకు భృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని చెప్పారు కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని ఆయన గుర్తు చేశారు గత మూడేళ్లలో ఏ ఒక్కరికి ఈ పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఉదాహరించారు నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు ఆయన ఆరోపించారు అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసిగించింది ఉన్నారని తెలిపారు క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 70 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా. విభజన హామీలు అమలు పరచాలి




**నంద్యాల సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్.**

నంద్యాల :- రాష్ట్రానికి ప్రత్యేక హోదా. వెనుకబడిన రాయలసీమ. ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ.కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ. ఇవ్వకపోతే కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వానికి. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తరిమికొడతారని. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి. శ్రీనివాసులు.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి. జి.. సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు. ఏ. సుబ్బరాయుడు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు. హరినాథ్. హెచ్చరించారు. ఢిల్లీలో ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు కోసం. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ప్రత్యేక హోదా సాధన సమితి. విద్యార్థి యువజన సంఘాలు. చేస్తున్న ఆందోళన కు సంఘీభావం తెలియజేస్తూ పట్టణంలోని సిపిఐ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో సంజీవ్ నగర్ సెంటర్లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జీ సోమన్న. అధ్యక్షత వహించగా. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. డి. శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్బరాయుడు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు హరి నాథ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. బిజెపి అధికారంలోకి రాకముందు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా. వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ. విభజన హామీలు అమలు పరుస్తామని అధికారంలోకి వచ్చాక నేటికీ 8 సంవత్సరాలు గడుస్తున్న ఏ మాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వము అత్యధికంగా పార్లమెంటు సభ్యులు నాకు అందియండి ప్రత్యేక హోదా ను కేంద్ర ప్రభుత్వం ను మెడలు వంచి తీసుకొస్తాను అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ ముందర తమ రాజకీయ స్వార్థం కోసమ్ అడుగులకు మడుగులు ఒత్తుకోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర .వైఎస్ఆర్పి. తెలుగుదేశం.పార్లమెంట్ సభ్యులు రాబోయే పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీలపై గళం ఇప్పి మాట్లాడి ప్రత్యేక హోదాను. రాయలసీమ. ఉత్తరాంధ్రలకు. ప్రత్యేక ప్యాకేజీ. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు సభలో ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని లేనిపక్షంలో రాబోయే దేశ. రాష్ట్ర. ఎన్నికలలో ప్రజలే తిరగబడతారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు.ఎం దానం. పి రవికుమార్. నామతుల్లా. జాకీర్. గోపాల్.మున్నా. ముల్లా జాకీర్.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు అందరూ ఏకం కావాలి - - - సిఐటియు

నంద్యాల :-నంద్యాల పట్టణంలోని సిఐటియు కార్యాలయం నందు శనివారం నాడు ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నంద్యాల జిల్లా ప్రథమ మహాసభ యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మణ్ అధ్యక్షతనతో సభ నిర్వహించారు. .అనంతరం ఆటో వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన రమేష్ బాబు,డి.లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రవాణారంగం పైన కక్షగట్టి పాలన సాగిస్తుందని విమర్శించారు. ముఖ్యంగా రోడ్డు రవాణా భద్రతా చట్టం పేరుతో పార్లమెంట్లో బిల్లు చేసి డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడెందుకు సిద్ధమైందని అన్నారు. ఆర్టిఏ, ఆర్టిఓ పోలీసు అధికారులు అటో డ్రైవర్ల పై భారీగా చలానాలు, జరిమానాలు విధిస్తున్నారు. దీనికి వత్తాసుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు పలకడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెంచుతూ ఉండడం వలన డ్రైవర్ల జీవితాలు చాలా దుర్భర పరిస్థితిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం జరిమానాలు,చలానాలు విధించేందుకు అధికారులకు టార్గెట్లు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. ఈ పరిస్థితులలో డ్రైవర్లందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డ్రైవర్ల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, యూనియన్ పెట్టుకున్న ప్రతిచోట స్టాండు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని పోలీసు, ఆర్టీవో అధికారుల వేధింపులు ఆపాలని, ఎక్కడ ఏ చిన్న తప్పిదం జరిగినా ఆటో డ్రైవర్లందరిని నిందించడం సరైంది కాదని, సమస్యలను పరిష్కారం కోసం ఆటో డ్రైవర్ల అందరూ ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

# కాబోయే భర్తతో ఆపిల్ బ్యూటీ హన్సిక

హిందీ టీవీ సీరియళ్లతో బాలనటిగా ఆరంగేట్రం చేసిన హన్సిక మోత్వానీ ఆ తర్వాత 'దేశముదురు' చిత్రంతో కథానాయికగా టాలీవుడ్ లోకి దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆరంగేట్రమే ఆపిల్ బ్యూటీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కానీ ఆ తర్వాత ఎందుకనో మెగా కాంపౌండ్ లో ఈ బ్యూటీకి సరైన అవకాశాలు రాలేదు. అదే క్రమంలో మంచు కాంపౌండ్ లో వరుస చిత్రాల్లో నటించింది. ఆ తర్వాత హన్సిక కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. రామ్ సరసన కందిరీగతో హిట్టు వచ్చినా అదీ ఏమంత కలిసి రాలేదు. తెలుగులో ఆశించిన విజయాల్లేక తమిళంలో ఆఫర్ల కోసం ప్రయత్నించింది. అక్కడ శింబుతో ప్రేమాయణం బ్రేకప్ వగైరా వ్యవహారాలు తెలిసిందే. అదంతా అటుంచితే హిందీలోను హన్సిక కొన్ని సినిమాల్లో నటించినా కానీ స్టార్ డమ్ ని అందుకోలేకపోయింది.గత కొంతకాలంగా హన్సిక పెళ్లి గురించి అభిమానుల్లో ఆసక్తికర ముచ్చట సాగుతోంది. ఈ బ్యూటీ సినీరంగానికి వెలుపల ఇతర



నాయికల్లానే ఒక బిజినెస్ మ్యాగ్నెట్ ని పెళ్లాడుతోంది. గత కొంతకాలంగా పెళ్లి ఏర్పాట్లలో తలమునకలుగా ఉంది హన్సిక కుటుంబం. తాజా నివేదికల ప్రకారం హన్సిక -సోహెల్ కొంతకాలంగా మంచి స్నేహితులు. సోహెల్ ముంబైకి చెందిన వ్యాపారవేత్త. ఈ జంట 2022 డిసెంబర్ లో రాజస్థాన్ లో వివాహం చేసుకోనున్నట్లు సమాచారం.ఇప్పటికే హన్సికతో హబ్బీ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తాజాగా హన్సిక మోత్వాని తన పెళ్లికి ముందు కాబోయే భర్త సోహెల్ కతురియాతో మాతా కీ చౌకీలో అద్భుతంగా కనిపించింది. ముంబైలోని తన మాతా కీ చౌకీలో హన్సిక మోత్వాని ఎరుపు రంగు చీర కాంబినేషన్ బ్లౌజులో అత్యంత అందమైన వధువు మురిపించింది. ఇంతకుముందు హన్సిక తన ఇంటి నుండి ఫంక్షన్ కోసం బయలుదేరినప్పుడు కెమెరాలకు ఫోజులిచ్చింది. ఇప్పుడు ఆ అరుదైన ఫోటోలు ఆన్ లైన్ లో హల్ చల్ చేస్తున్నాయి. దీనికి ముందే హన్సిక మోత్వాని ఈఫిల్ టవర్ వద్ద తన డ్రీమ్ బోయ్ ప్రపోజల్స్ కి సంబంధించిన ఫోటోషూట్ ని కూడా అభిమానులకు షేర్ చేయగా వైరల్ అయ్యాయి.తాజాగా పెళ్లి వేడుకలో భాగంగా హన్సిక తన కాబోయే భర్త సోహెల్ కతురియా సరసన నిలబడి రొమాంటిక్ గా నవ్వుతూ కనిపించింది. ఆ ఇద్దరు ఎరుపురంగు దుస్తుల కాంబినేషన్ తో వేదికకు కొత్త గ్లింప్స్ ని తెచ్చారు. వరుడు సోహెల్ కూడా మిర్రర్ వర్క్ ఉన్న ఎర్రటి కుర్తా ధరించి హన్సిక నడుముపై చేయి వేసి లాలనగా తననే చూస్తూ ఫోజిచ్చాడు. మరో ఫోటోలో ఈ జంట ఒక అతిథితో కలిసి కనిపించారు. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.నవంబర్ ప్రారంభంలోనే హన్సిక పెళ్లి కోసం షాపింగ్ లో బిజీగా ఉంది. తన షాపింగ్ నుంచి కొన్ని ఫోటోలను షేర్ చేసింది. అప్పట్లోనే ఇన్ స్టాగ్రామ్ లో ఒక అందమైన ఫోటోని షేర్ చేసింది. "నా షాదీ లెహంగా కోసం నిధులు వెతుకుతున్నా"అంటూ హన్సిక దీనికి క్యాప్షన్ ఇచ్చింది. అదే సమయంలో ఈఫిల్ టవర్ ముందు సోహెల్ తనకు ప్రపోజ్ చేస్తున్న ఫోటోలను కూడా ఆమె షేర్ చేసింది. "నౌ అండ్ ఫరెవర్" అని హన్సిక పోస్ట్ కి క్యాప్షన్ ఇచ్చింది. సోహైల్ "ఐ లవ్ యు మై లైఫ్ (రెడ్ హార్ట్ ఎమోజి)" అని వ్యాఖ్యానించాడు.హన్సిక తన కెరీర్ ను టీవీ షో దేస్ మే నిక్లా హోగా చంద్తో ప్రారంభించింది. తర్వాత షక లక బూమ్ బూమ్- క్యుంకీ సాస్ భీ కభీ బహు థీ -సోన్ పరీలో కనిపించింది. హృతిక్ రోషన్ కోయి... మిల్ గయాలో కూడా బాలనటిగా నటించింది. ముంబైలో జన్మించిన ఈ ట్యాలెంటెడ్ బ్యూటీ తర్వాత దక్షిణ చిత్ర పరిశ్రమలో తెలుగు-తమిళం లో నటించింది. ఆమె చివరిగా విడుదలైన తమిళ క్రైమ్ థ్రిల్లర్ మహా.




# ఇఫీలో 'అఖండ' దర్శక నిర్మాతలతో బాలయ్య సందడి..!

నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ "అఖండ". మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం గతేడాది డిసెంబర్ లో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ చిత్రాన్ని గోవాలో జరుగుతున్న అంతర్జాతీయ భారత చలన చిత్రోత్సవం లో స్పెషల్ స్క్రీనింగ్ కు ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.53వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా




(ఇఫీ)లో ఇండియన్ పనోరమా విభాగంలో గురువారం రాత్రి "అఖండ" చిత్రాన్ని స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఇందులో టాలీవుడ్ సీనియర్ హీరో బాలయ్య స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. దర్శకుడు బోయపాటి శ్రీను మరియు నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డిలతో కలిసి బాలకృష్ణ తన సినిమా ప్రత్యేక ప్రదర్శన కోసం హాజరయ్యారు.ఇఫీలో 'అఖండ' త్రయం బాలకృష్ణ - బోయపాటి శ్రీను మరియు మిర్యాల రవీందర్ రెడ్డి కలిసి సందడి చేస్తున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా బయటకు. ఇందులో బాలయ్య రాయల్ లుక్ లో ఆకట్టుకున్నాడు. దర్శక నిర్మాతలతో కలిసి తన సంతోషాన్ని వ్యక్తం చేసారు. దీనికి సంబంధించిన ఫోటోలు వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ప్రతి ఏటా ప్రభుత్వం ఘనంగా నిర్వహించే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో తెలుగు సినిమా స్పెషల్ స్క్రీనింగ్ అవ్వడం విశేషమని చెప్పాలి. సనాతన ధర్మంతో పాటు మహాభారతం - రామాయణం లాంటి ఇతిహాసాల ఆవశ్యకతను విలువను ఈ సినిమా ద్వారా కమర్షియల్ పంథాలో చక్కగా ఆవిష్కరించారని ఈ సందర్భంగా బాలకృష్ణ తెలిపారు.కరోనా క్లిష్ట పరిస్థితుల్లో ఈ సినిమా షూటింగ్ చేశామని.. పాండమిక్ సెకండ్ వేవ్ తర్వాత థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించి టాలీవుడ్ తో పాటు భారతీయ సినీ పరిశ్రమలో ధైర్యాన్ని నింపిందని బాలయ్య పేర్కొన్నారు. ఇఫీలో ఈ ఏడాది తెలుగు నుంచి 'అఖండ'తో పాటు చిత్రాన్ని కూడా స్క్రీనింగ్ కోసం ఎంపిక చేశారు.కాగా 'అఖండ' సినిమాని ద్వారకా క్రియేషన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో రూపొందించారు. ఇందులో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేయగా.. అందులో అఘోరా పాత్ర ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. బోయపాటి శైలి యాక్షన్ - ఎస్ థమన్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ మరియు రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఈ సినిమా విజయానికి దోహద పడ్డాయి.అందుకే 'అఖండ' అఖండమైన విజయం సాధించి బాలయ్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఇక ఈ చిత్రంలో బాలయ్య సరసన ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా నటించింది. శ్రీకాంత్ - నితిన్ మెహతా - జగపతి బాబు - పూర్ణ - కాలకేయ ప్రభాకర్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

# అర్జెంటీనాపై సంచలన విక్టరీ.. సౌదీ అరేబియా ఆటగాళ్లకు ఊహించని నజరానా



ఖతర్ వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్కప్లో అర్జెంటీనాకు సౌదీ అరేబియా షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. టోర్నీ ఫేవరెట్స్లో ఒకటిగా బరిలోకి దిగిన అర్జెంటీనాను 2-1తో మట్టికరిపించి సౌదీ జట్టు సంచలనం సృష్టించింది.ఒక పెద్ద జట్టుపై సాధించిన విజయాన్ని ఆ దేశంలో పెద్ద సంబరంలా జరుపుకోవడమే కాదు ఒకరోజు అధికారిక సెలవుగా ప్రకటించడం విశేషం.అర్జెంటీనా లాంటి పటిష్ట జట్టును ఓడించి రౌండ్ ఆఫ్ 16 అవకాశాలను సులువుగా మార్చుకున్న సౌదీ అరేబియా ఫుట్బాల్ జట్టుకు మరో బంపరాఫర్ తగిలింది. అర్జెంటీనాపై గెలిచినందుకు జట్టులోని ఒక్కో ఆటగాడికి ఖరీదైన రోల్స్ రాయిస్ కారును గిఫ్ట్గా ఇవ్వనున్నట్లు రోల్స్ రాయిస్ సంస్థ పేర్కొంది. అర్జెంటీనాపై గెలిస్తే ఆటగాళ్ళకు రోల్స్ రాయిస్ కారును గిఫ్ట్గా ఇస్తానని సౌదీ రాజు మహ్మద్ బిన్ సల్మాన్ మాట ఇచ్చారు.ఆయన తన మాట నిలబెట్టుకుంటూ ఆటగాళ్లందరికి రోల్స్ రాయిస్ కారును బహుమతిగా అందజేస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇక రోల్స్ రాయిస్ ఒక్క కారు ఖరీదు 500,000 యూరోలు(ఇండియన్ కరెన్సీలో రూ. 4 కోట్లకు పై మాటే). అయితే సౌదీ అరేబియా ఫుట్బాల్ జట్టుకు ఇలాంటి గిఫ్ట్లు రావడం ఇదేమి కొత్త కాదు. ఇంతకముందు 1994 వరల్డ్కప్లో బెల్జియంను 1-0తో ఓడించినప్పుడు.. అప్పటి మ్యాచ్లో గోల్తో జట్టును గెలిపించిన సయీద్ అల్ ఒవైరన్కు లగ్జరీ కారును బహుమతిగా అందజేశారు.ఇక ఇప్పటి మ్యాచ్లో సౌదీ అరేబియా తొలుత 0-1తో వెనుకబడింది. అయితే రెండో అర్థభాగంలో అనూహ్యంగా పుంజుకున్న సౌదీ అరేబియా వరుసగా రెండు గోల్స్ కొట్టి మ్యాచ్ను కైవసం చేసుకుంది. అంతేకాదు 36 మ్యాచ్ల్లో ఓటమి అనేదే లేకుండా సాగిన అర్జెంటీనాకు చెక్ పెట్టింది. ఇక శనివారం లెవాండోస్కీ నేతృత్వంలోని పటిష్టమైన పోలాండ్ను సౌదీ అరేబియా ఎదుర్కోనుంది. ఈ మ్యాచ్లో గనుక సౌదీ అరేబియా గెలిస్తే రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190